### పులిమామిడి గ్రామ

# అభివృద్ధికి కృషి



**ఊట్కూర్, నవభూమి:** మండలంలోని పులిమామిడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని పులిమామిడి గ్రామ రామలింగేశ్వరస్వామిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్‌లు పెద్దసూరయ్యగౌడ్, చిన్నసూరయ్యగౌడ్, గ్రామస్థులతో కలిసి రామలింగప్ప దేవాలయం గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే, మండలంలో రెండో పెద్ద గ్రామంతో పాటు అన్ని వసతులు ఉన్న పులిమామిడి గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని వారు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే, ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామలింగేశ్వర స్వామి గుట్టపైకి వెళ్లడానికి రోడ్డు వ్యవస్థను ఏర్పాటు చేస్తానని అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజ్ఞేశ్వర్‌రెడ్డి, నాయకులు శంకర్, శివరామరాజు, నరేష్, అధికారులు పాల్గొన్నారు.


**వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి**

మక్తల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాస గృహం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావుకు వీఆర్‌ఏలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు రవి, వెంకట్‌లు మాట్లాడుతూ 61ఏళ్లు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, జీవో నెం.81 ప్రకారం డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఇంటర్ పూర్తిచేసిన వారిని రికార్డ్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్, వీఆర్‌ఏలు ఆవుల శ్రీనివాసులు, మేట్ల కురుమయ్య, వై.కురుమూర్తి, నర్సిములు, సిద్దు, బాలకిష్టప్ప తదితరులున్నారు.

### ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై

# చర్యలు తీసుకోవాలి



# నవభూమి పాలమూరు

అనుబంధం

18 మార్చి ,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### కాలనీ సమస్యలపరిష్కారానికి కృషి

# భగత్ సింగ్ కాలనీ కమిటీ

◆ భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య



**కల్వకుర్తి,మార్చ్ 17,నవభూమి:-**కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించి,నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు ఎముక జంగయ్య మాట్లాడుతూ,కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్,అండర్ డ్రైనేజ్,రోడ్డు,పార్కుల సుందరీకరణ తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు.ఐక్యమత్యం,అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ,సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చని,కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.భగత్ సింగ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక భగత్ సింగ్ కాలనీ గౌరవాధ్యక్షులుగా జయప్రసాద్, అధ్యక్షులుగా ఎముక జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా నాగభూషణ్,ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి,జగదీష్, గౌరవ సలహాదారునిగా శంకర్ నాయక్, కార్యదర్శులుగా రాజు,మహేష్,చంద్రశేఖర్, అమర్‌నాథ్‌రెడ్డి,సాయిబాబు,వరివర్ణాచారి, లక్ష్మారెడ్డి,సలహాదారులుగా గోపాల్ రెడ్డి,ఎపియం శ్రీనివాసులు,సుల్తాన్,ప్రచార కార్యదర్శిగా బాలయ్య,సోషల్ మీడియా ఇంచార్జ్ గా వీఐపీ శివ,లా ఆర్డర్ కార్యదర్శిగా గౌతమ్,కార్యవర్గ సభ్యులుగా జోగిరెడ్డి,వెంకట రామకృష్ణ,రాజు,బాలరాజు,చిరంజీవి, తిరుపతయ్య తధితరులు పాల్గొన్నారు.



# అటవీ అధికారిపై చర్యలు తీసుకోరా?

## కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 16 కొత్త బస్సులు మంజూరు

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,మార్చి 17,నవభూమి :-**కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 16 కొత్త బస్సులు మంజూరు చేస్తూ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రంలో 1000 బస్సులు మంజూరు చేయగా,అందులో కల్వకుర్తి డిపోకు ఈ నెలలో 14,మే,జూన్ నెలలో మరో రెండు బస్సులు,మొత్తం 16 బస్సులు మంజూరు చేస్తున్నట్లు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.కల్వకుర్తి డిపోకు నూతనంగా బస్సులు మంజూరు చేయడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం



**మిడ్జిల్, నవభూమి:-** పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దోనూర్‌లో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేయ డంతో పాటు మున్న నూరులో నిర్మిస్తున్న సీ సీరోడ్డు నిర్మాణ పనుల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గానికి పెద్ద మొత్తంలో నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చే సేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అం తకుముందు హైదరా బాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మార్చేందుకు అసెంబ్లీలో తీర్మాణం చేసి, సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును పెట్టేందుకు ప్రయత్నించడం సరికాదని, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి యాదయ్యగుప్తా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మా ర్కెట్ చైర్మన్ అల్వాల్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రబ్బాని, మార్కెట్ డైరెక్టర్లు సత్యంగౌడ్, బంగారు, నాయకులు సాయులు, శారద వెంక టయ్య, గౌస్, మల్లికార్జున్‌రెడ్డి, నర్సిములు, వెంక టేష్‌గౌడ్, రాజారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదినం

**మహబూబ్‌నగర్, నవభూమి:-** మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ మంత్రి కట్ చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్దకు వచ్చిన ఆయనను న్యూటౌన్ చౌరస్తా నుంచి కార్యకర్తలు భుజాలపై మోసుకుని పార్టీ కార్యాలయం స్టేజీ వరకు తీసుకొచ్చారు. అంతకుముందు మయూరి నర్సరీ, బైపాస్ వద్ద కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.సి లక్ష్మారెడ్డి శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.తెలంగాణ గౌరవాన్ని పెంచేలా పనిచేయాలి : మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి తెచ్చుకున్నామని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దీని గ్రేడ్ పెరుగుతుండాలే తప్పా తగ్గకూడదన్నారు. రాష్ట్ర ప్రభభుత్వం మంచి విధానంతో ముందుకెళ్లాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మంచి పాలన అందించాలని సూచించారు. జిల్లా, నగర అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ సంఘాల నాయకుడిగా శ్రీనివాస్‌గౌడ్ కీలకపాత్ర పోషించారన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌గౌడ్, కోరమోని నర్సింహులు, గంజి ఎంకన్న, గోపాల్‌యాదవ్, ఆంజనేయులు, శివరాజు, శ్రీకాంత్‌గౌడ్, కొండ లక్ష్మయ్య, జంబులయ్య, నవకాంత్, రాము, మున్నూరు రాజు పాల్గొన్నారు.



# సంతలో సమస్యల తిష్ఠ

**చిన్నచింతకుంట, నవభూమి:-** మండల కేంద్రంలో ప్రతీ శుక్రవారం నిర్వహించే సంత.. అనేక సమస్యలకు నెలవుగా మారడంతో ప్రజలు సతమతమవుతున్నారు. పేరుకే మండల కేంద్రమైనా సంతకు తగ్గట్టుగా విశాలమైన స్థలం లేకపోవడంతో గ్రామం నడిబొడ్డున ఉన్న యూపీఎస్ ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల ఎదుట ఇరుకైన రహదారిపైనే నిర్వహిస్తున్నారు. ఈ సంతకు కౌకుంట్ల మండలంలోని అప్పం పల్లి, దాసర్‌పల్లి, తిర్మలాపూర్, చిన్నచింతకుంట మండలంలోని గూడూరు, కురుమూర్తి, అమ్మా పూర్, అల్లీపూర్, మద్దూరు, ఉంద్యాల, చిన్నచింతకుంట, ఏదులాపూర్, చిన్న వడ్డెమాన్, పెద్ద వ డ్డెమాన్, దమాగ్నాపూర్, సీతారాంపేట, ఉంద్యాల తండా నుంచి సంతకు పెద్ద ఎత్తున విక్రయ దారులతో పాటు కొనుగోలు దారులు వస్తున్నారు. దీంతో రోడ్డు మీదే కూరగాయలు విక్రయి స్తుండగా విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆత్మకూర్, హైదరాబాద్ వెళ్ళే రోడ్డు జనంతో గజిబిజీగా మారుతోంది.మౌలిక వసతులు కరువు ఆయా గ్రామాల నుంచి సంతకు వచ్చే మహి ళలకు మూత్రశాలలు లేకపోవడంతో తిప్పలు తప్పటం లేదు. అదే విధంగా తాగునీటితో పాటు సంత బజారులో హైమాస్ట్ లైట్లు లేకపో వటంతో అటు



కొనుగోలు దారులకు ఇటు విక్ర యదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.రోడ్డుపైనే మాంసం విక్రయాలు..రోడ్డుపైనే మాంసం, చేపలు విక్రయిస్తుండ టంతో పాదాచారులకు దుర్వాసన వెదజల్లడంతో పాటు కుక్కల బెదద అధికంగా ఉందని పలువు రు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మాంసం, చేపల విక్రయాలకు ప్రత్యే క స్థలం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అటవీ అధికారిపై చర్యలు తీసుకోరా?

**మహమ్మదాబాద్ నవభూమి:-** రైతులు చిన్నపాటి చెట్లను నరికి పొలం సాగు చేసుకున్నారని పలువురు రైతులను జైలుకు పంపించిన అటవీ అధికారులు.. ఆ శాఖలో పనిచేస్తున అధికారి 40 లక్షల విలువచేసే కలపను అమ్ముకుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సీపీఎం రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి ఎ.రాములు అన్నా రు. జూలపల్లి అటవీ ప్రాంతంలోని నీలగిరి చెట్లు నరికి ఆనవాళ్లు లేకుం డా చేసి పెట్రోల్ పోసి తగుల పెట్టిన ప్రాంతాన్ని వారు సీపీఎం బృందం సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రభు త్వాలు వేల కోట్లు ఖర్చుచేసి మొక్కలు నాటుతుంటే వాటిని కాపాడాల్సిన అటవీ శాఖాధికారులు ఏపుగా పెరిగిన చెట్లను నరికి అమ్ముకుంటే ఉన్నతా? దికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. సొంత లాభం కోసం అడవిని ఆనవాళ్లు లేకుండా చేసిన ఘనుడిపై చర్యలు తీసుకునేందుకు ఎందుకు ఆ లస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదే అడవిలో ఓ కాపరి తన మేకలకు చెట్ల కొమ్మలు మేపాడని అతని వద్ద ఓ మేకపిల్లని తీసుకున్న సెక్షన్ అధి కారి లక్షల రూపాయల విలువ చేసే కలపను అక్రమంగా అమ్ముకుంటే వా రం రోజులైనా పైఅధికారులు స్పందించడం లేదన్నారు. ఇందులో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఏమైనా ఉందా అన్న అనుమానాలు కలుగు తున్నాయని ఆరోపించారు. దీనిపై కలెక్టర్



స్పం దించి జూలపల్లి అడవి నుంచి అక్రమ కలప రవాణా చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చే యాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు నర్సింహులు, వై.లక్ష్మ య్య, బి.రాజు, జంబుల బాల్‌రెడ్డి, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**ధన్వాడ, నవభూమి:-:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట మండల అధ్యక్షుడు శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ.సలీం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహేష్, సతీష్‌గౌడ్, రమేష్, సూర్యకాంత్, ఆర్టీఏ బోర్డు మెంబర్ సోషల్ రాజేష్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, మహిముద్, ఖురేషి, యూసుఫ్‌తాజ్ తదితరులున్నారు.అదేవిధంగా, మద్దూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస్తారోకో, ధర్నా చేశారు. స్థానిక పాత బస్టాండ్ చౌరస్తాలో చేపట్టిన ఆందోళన కార్యక్ర మంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు రఘుపతిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వీరేష్‌గౌడ్, గుత్తి పురుషోతం, శ్రీనివాస్, బాల్‌చెందర్, మల్లికార్జున్ జంగం బాబు, రవీందర్‌రెడ్డి, లక్ష్మప్ప, లక్ష్మణ్‌నాయక్ తదితరులున్నారు.కొత్తపల్లి మండల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కోట్ల మహీందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నరేష్‌యాదవ్, తిరుపతిరెడ్డి, రఘుపతిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.కోస్గిలోని శివాజీ చౌరస్తాలో జగదీశ్‌రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్దన్‌రెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్‌రెడ్డి, నాయకుడు అన్నకిష్టప్ప తదితరులున్నారు.మరికల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఇందిరాగాం?ధీ చౌరస్తాలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, హరీశ్‌రావు దిష్టిబొమ్మలు దహనం చేశారు. కార్యక్రమంలో సూర్యచంద్ర ఫౌండేషన్ అ?ధినేత సూర్యమోహన్‌రెడ్డి, హరీశ్‌కుమార్, ఎల్.రాము లు, అంజిరెడ్డి, ట్రైషన్ రఘు, ఆంజనేయులు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.దామరగిద్దలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఖాజా, కనికరెడ్డి, అశోక్‌గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు శివకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.ధన్వాడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అవమానించిన కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

